# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–1 తేది.25.9.2014

<u>చెరువుల పునరుద్ధరణ సమావేశంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయాలు.</u>

1. మండల ఇంజనీర్లకు లాప్‌టాప్‌లు ఇస్తాం.

2. క్వాలిటీ కంట్రోల్ విభాగాన్ని విస్తరిస్తాం.

3. చెరువు శిఖం భూములపై సర్వే నిర్వహిస్తాం. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయ సమావేశాలు నిర్వహించాలి.

4.చెరువుల పునరుద్ధరణ పనుల్లో సమస్యల పరిష్కారం కోసం నీటి పారుదల శాఖ మంత్రి దగ్గర హెల్ప్‌లైన్.

5. చెరువుల ఎఫ్‌టిఎల్, కట్టు కాలువల వివరాలు సరిగ్గా వుండాలి.

6. చిన్ననీటి వనరుల విభాగానికి ఎంపిడిఓ కార్యాలయంలో ప్రత్యేక గది కేటాయించాలి.

7. ఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకాన్ని చెరువుల పునరుద్ధరణకు ఉపయోగించాలి.

8. జిహెచ్‌ఎంసి పరిధిలోని చెరువులను పరరిక్షించాలి.

9. పరిపాలనా, ఆర్థిక అనుమతులు ఇచ్చే విషయంలో వివిధ స్థాయి అధికారులకు అధికారాలు బదిలీ చేయాలి.

10. ఆంధ్రప్రదేశ్‌కు అలాట్ అయిన తెలంగాణ ఉద్యోగులను తెలంగాణకు రప్పిస్తాం.

11. గోదావరి రివర్ వ్యాలీ అథారిటీ, కృష్ణా రివర్ వ్యాలీ అథారిటీల ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తాం.

12. తెలంగాణ మైనర్ ఇరిగేషన్ యాక్టును క్షుణ్ణంగా పరిశీలించి, ఇప్పటి పరిస్థితులను అనుగుణంగా కొత్త చట్టం తెచ్చే అవకాశాలు పరిశీలిస్తున్నాం.

13. న్యూ తెలంగాణ ఇరిగేషన్ యాక్టు తెస్తాం.

14. గ్రామాల్లో చెరువుల భూములు కాపాడడం విఆర్ఓ బాధ్యత.

15. ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని చెరువు పనుల ప్రతిపాదనలు తయారు చేయాలి.

16. చెక్‌డ్యాములల్లో కూడా పూడిక తీయాలి.

17. చెరువుల పునరుద్ధరణ కార్యక్రమంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు. శంకర్ ప్రసాద్ అనే అధికారి నియామకం. ఇరిగేషన్ మంత్రి కార్యాలయంలో 7680072440 నెంబర్‌తో హెల్ప్‌లైన్.

---

సిపిఆర్ఓ టు సిఎం.